


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
బుధవారం సెప్టెంబర్ 04, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం – వర్ష ఋతువుభాద్రపద మాసం – శుక్ల పక్షం
తిథి:పాడ్యమివారం:బుధవారం(సౌమ్యవాసరే)
నక్షత్రం:ఉత్తర దుర్ముహూర్తము:ఉ11.34 – 12.24
అమృతకాలం:రా9.21 – 11.07
రాహుకాలం:మ12.00 – 1.30
యమగండ/కేతుకాలం:ఉ7.30 – 9.00
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 07 వైఎస్ఆర్/కడప బుధవారం 04 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 07 YSR/KADAPA Wednesday, 04 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# బెంగాల్ హత్యాచార ఘటన.. 'అపరాజిత' బిల్లుకు ఏకగ్రీవ ఆమోదం

కోల్‌కతా: సెప్టెంబర్ 03. (తరణం బ్యూరో)పశ్చిమ బెంగాల్ లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. తీవ్ర విమర్శల నేపథ్యంలో.. అసెంబ్లీలో మంగళవారం బెంగాల్ ప్రభుత్వం హత్యాచార నిరోధక బిల్లును ప్రవేశపెట్టింది.అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లు' పేరిట దానిని తీసుకువచ్చింది. ఇందుకోసం ప్రత్యేక సెషన్‌ను నిర్వహిస్తోంది. చర్చ అనంతరం దీనికి ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ) అసెంబ్లీలో మాట్లాడారు. ఈ బిల్లు చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు."సీబీఐ నుంచి న్యాయం కోరుతున్నాం. దోషులకు మరణశిక్ష విధించాలని కోరుతున్నాం. ఈ రోజు మేం ప్రవేశపెట్టిన బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని విపక్షాలు అడగాలి. ఆ తర్వాత దానిని అమలు చేసే బాధ్యత మాది. ఈ బిల్లు ద్వారా కేంద్రచట్టంలోని లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. సత్వర విచారణ, బాధితులకు న్యాయం లభించడం ఈ బిల్లు లక్ష్యం. ఒకసారి ఈ బిల్లు పాస్ అయితే.. ప్రత్యేక అపరాజిత టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటుచేస్తాం. అత్యాచారం వంటి దారుణాలు మానవాళికి శాపాలు. ఇలాంటి ఘోరాలు జరగకుండా సామాజిక సంస్కరణలు రావాలి. యూపీ, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై అసాధారణ స్థాయిలో నేరాలు జరుగుతున్నాయి. ఉన్నావ్, హాథ్రస్ కేసుల్లో న్యాయం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. కానీ బెంగాల్‌లో



మహిళలకు కోర్టుల్లో న్యాయం లభిస్తుంది. మీవలే నేనూ ప్రధాని, హోంమంత్రిపై నినాదాలు చేస్తే ఎలా ఉంటుంది..? మహిళ రక్షణ కోసం సమర్థవంతమైన చట్టాలు తీసుకురాలేని ముఖ్యమంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయండి" అని పేర్కొన్నారు. మృతురాలికి నివాళి అర్పించారు. హత్యాచార ఘటనపై మమత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తోన్న విపక్షాలు.. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చాయి.

# ఖమ్మంలో ఆక్రమణల వల్లే భారీ వరదలు:

## సీఎం రేవంత్



ఖమ్మం: సెప్టెంబర్ 03. (తరణం బ్యూరో)ఆక్రమణల వల్లే ఖమ్మంలో భారీగా వరదలు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపుపై ఇంజినీర్లతో చర్చిస్తామని చెప్పారు.సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా గుర్తించి ఆక్రమణలు తొలగిస్తామని వెల్లడించారు. 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 42 సెం.మీ వర్షం పడిందన్నారు. ప్రభుత్వ ముందుచూపు వల్లే ప్రాణ నష్టం తగ్గిందని వివరించారు. ఖమ్మంలో మీడియా ప్రతినిధులతో సీఎం చిట్‌చాట్ నిర్వహించారు.వరదలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. భారాస నేత పువ్వాడ ఆక్రమణలపై హరీశ్ స్పందించాలని వ్యాఖ్యానించారు. ఆక్రమించిన స్థలంలో పువ్వాడ ఆస్పత్రి కట్టారని.. వాటిని తొలగించాలని ఆయనకు హరీశ్ చెప్పాలని సూచించారు. వరద సాయం కోసం కేంద్రానికి లేఖ రాసినట్లు సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం ప్రకటించినట్లు చెప్పారు.

# ముంబయి నటి జత్వానీ కట్టడికి జగన్, సజ్జన్ జిందాల్ ప్లాన్ చేశారు:

## షర్మిల

కడప: సెప్టెంబర్ 03 (తరణం బ్యూరో) కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం కడప స్టీల్‌ప్లాంట్‌పై ఏమాత్రం స్పందన లేకుండా వ్యవహరిస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు.ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తిచేయాలని వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్‌కు ఆమె వినతిపత్రం అందజేశారు. మాజీ సీఎం జగన్ గత ఏడాది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన చేసినా దాని గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. పరిశ్రమ ఏర్పాటుపై కాంగ్రెస్ తరఫున పోరాటం చేస్తామని చెప్పారు. ముంబయి నటి కాదంబరి జత్వానీ వ్యవహారంపైనా షర్మిల స్పందించారు. ఈ విషయంలో జగన్‌పై పలు విమర్శలు చేశారు. ఆమెను ఎలా కట్టడి చేయాలో జగన్, సజ్జన్ జిందాల్ ప్లాన్ చేశారని ఆరోపించారు.అక్రమంగా నిర్బంధించి ఆమెను తొక్కి పడేశారు"సజ్జన్ జిందాల్, జగన్ మధ్య సాన్నిహిత్యాన్ని గొప్పగా చెప్పుకొన్నారు. జిందాల్‌కు ఎందుకు ఇన్ని కోట్లరూపాయల ఆస్తి కట్టబెట్టారో జగన్ సమాధానం చెప్పాలి. కాదంబరి జత్వానీ ఓ మహిళ యాక్టర్. ఆమెను మానసికంగా వేధించారు. ఒక మహిళను అడ్డుకునేందుకు ఇంత నీచంగా మారాలా?యాక్టింగ్ ఫీల్డ్‌లోకి వచ్చి ఎదగాలని భావించిన మహిళను మానసికంగా వేధించారు. కేసు పెట్టబోతే అక్రమంగా నిర్బంధించి తొక్కి పడేశారు. ఉన్నతమైన కుటుంబం నుంచి వచ్చిన మహిళను ఇక్కడికి తీసుకొచ్చి అరెస్ట్ చేయడం దుర్మార్గం. జగన్‌కు తెలియకుండానే అప్పటి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వ్యవహరిస్తారా? ఇద్దరు కుమార్తెలున్న జగన్.. జత్వానీకి జరిగిన అన్యాయంపై ఎందుకు ఆలోచించలేదు? ఈ వ్యవహారంపై ఆయన



సమాధానం చెప్పాలి. ఆమెకు అండగా ఉండి పోరాటం చేసేందుకు నేను సిద్ధం. గుడ్లవల్లేరు ఘటన.. ఫేక్ అని తేలిందిగుడ్లవల్లేరు కళాశాలలో హిడెన్ కెమెరాల ఘటన ఫేక్ న్యూస్ అని భావిస్తున్నాం. 300 కెమెరాలు పెట్టారని చెబుతున్నా.. ఎందుకు బయట పెట్టలేదు? ఒకవేళ షవర్‌లో పెట్టి ఉంటే నీళ్లు పడితే బ్లర్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీ తరఫున మా టీమ్స్ వెళ్లి సర్వే చేస్తే అంతా ఫేక్ అని తేలింది. ఒకవేళ కెమెరాలు పెట్టినట్లు ఎవరైనా నిజాలు బయటికి తీస్తే బాధితుల తరఫున పోరాడతా" అని షర్మిల అన్నారు.

# అత్యవసర ఆపరేషన్‌కు వెళ్తుండగా.. కూలిన హెలికాప్టర్



ముంబయి: సెప్టెంబర్ 03 (తరణం బ్యూరో)భారత తీర గస్తీ దళానికి చెందిన ఓ తేలికపాటి హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది.అత్యవసర ఆపరేషన్‌కు వెళుండగా అరేబియా సముద్రంపై ఎమర్జెన్సీ ల్యాండ్ అవుతూ కూలిపోయింది. ఈ ఘటనలో సిబ్బంది ఒకరిని కోస్ట్‌గార్డ్ సిబ్బంది రక్షించగా.. మరో ముగ్గురు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు.పోర్‌బందర్‌కు 45 కిలోమీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో ఉన్న మోటార్ ట్యాంకర్ హరిలీలాలో ఓ సిబ్బందికి తీవ్ర గాయమైంది. దీంతో ఆ ట్యాంకర్ మాస్టర్ నుంచి తీర గస్తీ దళానికి అత్యవసర సందేశం అందింది. గాయపడిన ఆ సిబ్బందిని తరలించేందుకు సోమవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో కోస్ట్‌గార్డ్‌కు చెందిన అధునాతన తేలికపాటి హెలికాప్టర్ (%ూుఎఋఅఎవస ాఅస్త్రష్ట్ ఎవశ్రీఅఎశీజూవతీ%) బయల్దేరింది. మార్గమధ్యలో ఇందులో సమస్య తలెత్తి సముద్రంపై ఎమర్జెన్సీ ల్యాండ్ అవ్వాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటన సమయంలో అందులో నలుగురు సిబ్బంది ఉన్నారు.అప్రమత్తమైన కోస్ట్‌గార్డ్ దళాలు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాయి. హెలికాప్టర్ శకలాన్ని గుర్తించి అందులో ఓ సిబ్బందిని కాపాడారు. మరో ముగ్గురు గల్లంతవగా వారి కోసం గాలింపుచర్యలు చేపట్టారు. నాలుగు నౌకలు, రెండు ఎయిర్‌క్రాఫ్ట్‌లతో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు కోస్ట్‌గార్డ్ అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదానికి గురైన హెలికాప్టర్ ఇటీవల గుజరాత్ వర్షాల సమయంలో 67 మందిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు

# అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవ్:

## సీఎం చంద్రబాబు హెచ్చరిక

విజయవాడ: సెప్టెంబర్ 03 (తరణం బ్యూరో)వరద బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలూ చేపట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. కొన్ని చోట్ల ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడ కలెక్టరేట్ వద్ద మీడియాతో సీఎం మాట్లాడారు. నగరంలో డివిజన్‌కు ఒక సీనియర్ ఐఏఎస్‌ను నియమించామని చెప్పారు. 32 మంది ఐఏఎస్ అధికారులు సహాయక చర్యల్లో ఉన్నారన్నారు. పది జిల్లాల నుంచి ఆహారం సమకూర్చామని.. బాధితులకు మూడు పూటలా అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. చిట్టచివరి బాధితుడికి కూడా సాయం అందాలని స్పష్టం చేశారు.బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి"వరదలతో పేదల బాధలు వర్ణణాతీతం. కొన్ని ఇళ్లల్లోకి పాములు, తేళ్లు వచ్చాయి. దీంతో వారందరికీ బాధ, భయం ఉంటుంది. అధికారులంతా మానవతా దృక్పథంతో పనిచేయాలి. అందుతున్న సహాయంపై ఐవీఆర్ఎస్ నిర్వహిస్తున్నాం. కొన్ని ప్రాంతాలకు ఇంకా ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఆహారం అందని బాధితుల నంబర్లు అధికారులకు పంపిస్తున్నాం. ఇబ్బందులపై ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలి. నేను కూడా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నా. అధికారులకు రెండు రోజులుగా చెప్పాం.. ఇప్పుడు సరిగా పనిచేయలేదని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు. మీనమేషాలు లెక్కించడం సరికాదు.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సర్వశక్తులూ ఒడ్డి సేవ చేయాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా. ఈ కష్ట సమయంలో బాధితులకు అండగా నిలవాలి. ఏవిధంగా సహకారం అందించగలిగితే అలా చేయూత అందించాలి. ఆర్థికంగా, నిత్యావసరాలు, సహాయ కార్యక్రమాల్లో పాల్గొనడం.. ఇలా ఏది వీలైతే అది మీ శక్తిమేర చేయాలి. ప్రభుత్వం తరఫున చేయాల్సిందంతా చేస్తాం.కుట్రలు జరుగుతున్నాయి.. చెత్త రాజకీయాలు వద్దుఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలి.. చెత్త రాజకీయాలు వద్దు. ఈ పరిస్థితుల్లో గుడ్లవల్లేరు ఘటనపై



ఫోకస్ చేస్తారా? ప్రకాశం బ్యారేజీలో బోట్ల ఘటనపై విచారణ చేపడతాం. ఇటీవల కొన్ని ఘటనలు అనుమానాస్పదంగా ఉన్నాయి. బాబాయ్‌నే చంపిన వారు ఉన్నప్పుడు అనుమానాలు వస్తాయి కదా! విపక్ష నేత ఐదు నిమిషాలు వచ్చి షో చేసి వెళ్లారు. ఆయన ఒక్కరికి కూడా ఆహార పొట్లం ఇవ్వలేదు.మీరున్నారు కదా.. భయంలేదని ప్రధాని అన్నారుప్రధాని మోదీతో మాట్లాడినప్పుడు మీరున్నారు కదా.. భయం లేదని చెప్పారు. హుద్‌హుద్ సమయంలో నా పనితీరును ఆయన మెచ్చుకున్నారు. నా పట్ల ప్రజల స్పందన చూసి ప్రధాని ఆశ్చర్యపోయారు" అని చంద్రబాబు అన్నారు.సితార సెంటర్‌కు వెళ్లిన సీఎం..విజయవాడ పర్యటనలో భాగంగా సితార సెంటర్‌కు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. జేసీబీ ఎక్కి వరద కాలనీల్లో పరిస్థితి పరిశీలించారు. ఆహారం అందుతుందా..? లేదా..? అని బాధితులను అడిగి తెలుసుకుంటున్నారు. స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రజల నుంచి వచ్చే స్పందన ఆధారంగా అధికారులపై చర్యలు ఉంటాయని చంద్రబాబు తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

## 9 మంది మావోయిస్టులు మృతి

ఇంటర్నెట్ డెస్క్: సెప్టెంబర్ 03 (తరణం బ్యూరో)ఛత్తీస్‌గఢ్ బస్తర్ ప్రాంతం మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. దంతెవాడ–బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది.భద్రతా బలగాలతో జరిగిన కాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు.నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతాబలగాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు చేపట్టాయి. ఉదయం 10.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు 9 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.ఆగస్టు 29న నారాయణపుర్ జిల్లా అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు–మావోయిస్టు దళాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. తాజా ఘటనతో కలిపి ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన ఎదురుకాల్పుల ఘటనల్లో 154 మంది మావోయిస్టులు మరణించారని పోలీసులు వెల్లడించారు.

04.09_Thur-Tharanam 1-8.qxd 9/3/2024 6:46 PM Page 2



# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న జనసైనికులు**
**రక్తదాన శిబిరానికి విశేష స్పందన**
**రాజకీయాలలో ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలిసిన నాయకుడు**
**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**
**జనసేన పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు**
**యల్లటూరు శ్రీనివాసరాజు**






రాజంపేట.సెప్టెంబర్. 3 (తరుణం ప్రతినిధి)జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణెదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం అన్నమయ్య జిల్లా పార్లమెంటు అధ్యక్షులు యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రత్యేక కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు నిర్వహించారు. అనంతరం యల్లటూరు శ్రీనివాసరాజు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. జన సైనికులు అతిపెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరి టెండెంట్ పివిఎన్ రాజులు ప్రారంభోత్సవం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి పలువురు యువతీ యువకులతో వైద్యులు, జన సైనికులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. 55 సార్లు రక్తదానం చేసిన సుండుపల్లి కి చెందిన సయ్యద్ ను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు డొక్కా సీతమ్మ పేరుతో భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట సబ్ కలెక్టర్ వైకో నైధియా దేవి ముఖ్యఅతిథిగా హాజరై అన్నప్రసాదాలను పేదలకు వడ్డించారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందా అనే నినాదంతో మొక్కలు నాటడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా పార్లమెంట్ అధ్యక్షులు య ల్లటూరు శ్రీనివాస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం చాలా హర్షనీయమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పవన్ కళ్యాణ్ అంటే ఎంతో ఇష్టమని చెప్పడం జరిగిందన్నారు. అనంతరం పట్టణ కామ రూరల్ సీఐలను, వైద్యులను, రెండే కూటమి నాయకులను సత్కరించడం జరిగింది. రక్తదాన సభలో సుమారు 500 మంది జనసేన సైనికులు పాల్గొని రక్తదానం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామరాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లెల సుబ్బరాయుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ బాలరాజు, డాక్టర్ సుధాకర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్టెండెంట్ పివిఎన్ రాజు, డాక్టర్ చక్రవర్తి, పట్టణ మన్నూరు సిఐలు ఎల్లంరాజు, బివి రమణ, రామాంజనేయులు లతోపాటు కూటమి పార్టీలకు చెందిన నాయకులు జనసైనికులు వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో31 డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎం సురేష్ బాబు.



కడప, కార్పొరేషన్ సెప్టెంబర్ 3(తరణం విలేకరి) సెప్టెంబర్ నెల ఒకటో తేదీ ఆదివారం కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 31వ తేదీ పింఛన్లు పంపిణీ చేయాలని చెప్పడంతో అధికారులు ప్రజలకు ఆగస్టు 31వ తేదీ పింఛన్లపంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అని 31వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మంకాల సురేష్ బాబు అన్నారు. ఒకరోజు ముందే పింఛన్లు చేతికి రావడంతో ప్రజలు కూడా ఆనందాన్ని వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. అధికారులు కూడా వర్షాన్ని లెక్కచేయక ఉదయం ఐదు గంటల నుంచి పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నందుకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సమర్థవంతమైన అయినటువంటి నాయకత్వంలో రాష్ట్రంఅన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయని అట్లాంటి సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబునాయుడు అని ఆయన అన్నారు. కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి ఆధ్వర్యంలో కడప అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నదని ఎవరైనా సమస్యలు ఉన్నవారు ప్రజా దర్బార్ కు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే కి తెలియజేయవచ్చని ఆమె అధికారులకు అప్పటికప్పుడు ఆదేశాలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, ఆమె సహకారంతో కడపలోనే అన్ని డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన అన్నారు. ప్రజలందరూ కూడా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మన ఎమ్మెల్యే మాధవి రెడ్డి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి మందంజలో ఉంటారని తెలిపారు.

# అతికారి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

రాజంపేట.సెప్టెంబర్. 3(తరణం ప్రతినిధి)రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినాయకుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గంలోని 6 మండలాలలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలలో భాగంగా కేక్ కటింగ్ చేసిన జనసేన కార్యకర్తలు మరియు అభిమానులు జనసైనికులు వీర మహిళలతో అంగరంగ వైభవంగా బైక్ ర్యాలీలు, బాణాసంచాలు, రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్రమాలు, చెట్లు నాటే కార్యక్రమాలు నిర్వహించి జయహో పవన్ కళ్యాణ్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజంపేటలోని పవిత్ర పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భువనగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పవన్ కళ్యాణ్ పేరు మీద అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరము బైక్ ర్యాలీలతో పాత బస్టాండ్ లోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద భారీ కేక్ కటింగ్ చేసి శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి, దివంగనేత ఎన్టీ రామారావు విగ్రహానికి గజమాలలు వేసి జన సైనికులు వీర మహిళలు అభిమానులు కోలాహలంగా పండగ వాతావరణం నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వి రమణ, డాక్టర్ సుధాకర్,



గుల్జార్ భాష , టైల్స్ నరసింహ, చక్రపాణి , తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ ,సంజీవ్రావు, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, ఎద్దుల విజయసాగర్, టిడిపి మహిళా నాయకురాలు వాణి,అబ్బి గారి గోపాల్ ,అరుణాచలం తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండగ జరుపుకోవాలి

**సీఐ రోషన్**



కమలాపురం , సెప్టెంబర్ 3(తరణం విలేకరి) ఈనెల ఏడో తేదీ జరగనున్న వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ రోషన్ తెలిపారు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో వినాయక ఉత్సవాలపై కమిటీ సభ్యులతో ఎస్ ఐ ప్రతాప్ రెడ్డి తో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతం గానీ గాని గ్రామీణ ప్రాంతాల్లో గాని వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు ఎలాంటి వ్యక్తి మతఘర్షణలకు పోకుండా పండగ నిర్వహించుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం పండగను ఘనంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసిందని అనుమతుల కోసం ఎక్కడ తిరగకుండా వాట్సాప్ నెంబర్ ద్వారా మెసేజ్ పెడితే అందులోనే పండగ సంబంధించిన కమిటీ వివరాలను తదితర పార్టీ నమోదు చేస్తే ఎస్హెచ్ఓ ద్వారా అనుమతి పత్రం వస్తుందని ఆయన తెలిపారు పండుగకు సంభందించి ప్రతిష్ట, జాగారము, ఊరేగింపు, నిమజ్జనం, మొదలగు విషయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఎలాంటి సంఘటన జరిగిన కమిటీ పెద్దలపై కేసు నమోదు చేస్తామని తెలిపారు .

# కమలాపురం చెరువుకు నీటిని నింపండి..



. కమలాపురం, సెప్టెంబర్ 3(తరణం విలేకరి)ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కమలాపురం చెరువుకు మైలవరం డ్యామ్ దక్షిణ కాలవ నుండి నీటిని విడుదల చేసి చెరువును నింపాలన్న డిమాండ్తో చెరువును పరిశీలించడం జరిగిందినీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి అన్నారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ లో వర్షాభావం నేపథ్యంలో పాపాగ్ని నది ప్రవహించక కట్టుకోమ్మ ద్వారా రావలసిన నీరు రాకపోవడంతో చెరువు పూర్తిగా ఎండిపోయినది కావున తాగునీరు సాగునీటి అవసరాల కోసం మైలవరం దక్షిణ కాలం నుండి నీరు విడుదల చేసి కమలాపురం చెరువు నింపాలని డిమాండ్ చేశారు శ్రీశైలం డాం పూర్తిగా రేపు సముద్రం పాలవుతున్న నీటిని గాలేరు నగిరి కాలువ ద్వారా గండికోట రిజర్వాయర్ లోకి నీరు వస్తున్నది అక్కడి నుంచి మైలవరం డ్యామ్ లోకి దాదాపు 5 టీఎంసీ ల నీటిని విడుదల చేశారు మైలవరం నుండి దక్షిణ కాలువ ద్వారా కమలాపురం చెరువుకు నీరు వచ్చేందుకు అవకాశం ఉంది కాబట్టి విడుదల చేయాలని కోరారు ఈ చెరువు కింద దాదాపు 3,000 ఎకరాలు ఆయకట్టు ఉందని కమలాపురం అక్కంపేట పాచికలపాడు గోపాలపురం పుట్లంపల్లి తదితర గ్రామాలకు సాగునీటితో పాటు తాగునీరు కూడా అంది స్తుందని నాయకులు కోరారు కావున ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకుని తక్షణం నీటి విడుదలకు పూనుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఇల్లూరి కృష్ణారెడ్డి సిపిఐ మండల కార్యదర్శి నాగేశ్వరరావు, స్థానిక రైతు నాయకులు శివారెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దనూరు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ముద్దనూరు సెప్టెంబర్ 3( తరణం విలేఖరి)ముద్దనూరు మండలం యామవరం గ్రామం వద్ద మంగళవారం బైక్, స్కూటీ ఢీ కొన్న ఘటనలో శ్రీనివాసులురెడ్డి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. చింతకుంట గ్రామానికి చెందిన శ్రీనివాసులు రెడ్డి పని నిమిత్తం ముద్దనూరుకి వచ్చి పని ముగించుకొని తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. యామవరం వద్ద ఎదురుగా వస్తున్న స్కూటీ ఢీ కొనడంతో శ్రీనివాస్ రెడ్డికి తలకు బలమైన గాయమై మృతి చెందినట్లు సమాచారం. స్థానికులు వెంటనే ప్రైవేటు వాహనంలో ముద్దనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు ఈ ఘటనపై పోలీసులు విచారిస్తున్నట్లు తెలిపారు.

# ఆసిఫ్ మృతదేహాన్ని సందర్శించిన రాష్ట్ర రవాణా, మంత్రి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం, సెప్టెంబర్ 3: తరణం విలేఖరిరాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రామాపురం మండలం, నీలకంఠరావుపేట గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన ఆసిఫ్ మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.ఆసిఫ్ చిన్న వయసులో అనారోగ్యంతో చనిపోవడం చాలా బాధాకరంగా ఉందని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను మంత్రివర్యులు ఓదార్చారు.



04.09_Thur-Tharanam 1-8.qxd 9/3/2024 6:46 PM Page 3



# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 03(తరణం విలేఖరి) : మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలి నందు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. భారీ శుభాకాంక్షలు ఫ్లెక్సీ ను ఏర్పాటు చేశారు. బాణా సంచాలు పేల్చారు. 10 కేజీలతో ఏర్పాటు చేసిన కేకును తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల నాయకులు యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి, పోలిరెడ్డి, సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, నాగరాజు, జనసేన నాయకులు మురళి, వార్డ్ మెంబర్ రాజేష్, అంబిశెట్టి వెంకట సుబ్బయ్య, రవి, రాయల్, కల్లూరి సద్దాం కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శీలం నరసింహులు గౌడ్, నాయకులు బోలా శ్రీను, ఆవుల దస్తగిరి, వినోద్ కుమార్, బిజెపి నాయకులు బుసెట్టి సుధాకర్, రమణ అన్ని పార్టీలకు సంబంధించి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# నేడు బద్వేల్ సబ్ డివిజన్ లో ప్రత్యేక విద్యుత్ అదాలత్

### - భరణి కృష్ణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.పి.యస్.పి.డి.సి.యల్.

బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 03(తరణం విలేఖరి) :మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో ఉంటున్న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం 4 వ తేదీ బుధవారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు బద్వేలు సబ్ డివిజన్ ఆఫీసు వెంకటయ్య నగర్ మైదుకూరు - నెల్లూరు రోడ్డు బద్వేలు నందు ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యన్.భరణి కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అదాలత్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైదుకూరు డివిజన్ పరిధిలో వున్న మైదుకూరు, దువ్వూరు, వనిపెంట, చాపాడు, కాజీపేట బద్వేలు, గోపవరం, అట్లూరు, బ్రహ్మంగారి మఠం, కలసపాడు పోరుమామిళ్ల, బి.కోడూరు, కాశినాయన మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు పాల్గొన వచ్చున్నారు. పరిష్కారం కానీ విద్యుత్ వినియోగదారుల సమస్యలను రాతపూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచి సమస్యలను పరిష్కరించు కోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక విద్యుత్ అదాలత్ చైర్ పర్సన్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి, రిటైర్డ్ జడ్జి రామ్మోహన్ రావు, ఆర్థిక సభ్యులు యస్.యల్. అంజనీ కుమార్, సాంకేతిక సభ్యులు ఈశ్వరమ్మ స్వతంత్ర సభ్యులతో ద్వారా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# సింగిల్ విండో పద్ధతి విగ్రహాల ఏర్పాటు

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
### డి.ఎస్.పి వేణుగోపాల్




నెల్లూరు సెప్టెంబర్ 3(తరణం బ్యూరో )ట్రాఫిక్ లేని ప్రాంతాల్లో పోలీసు అనుమతితో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని,నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డీ.ఎస్పీ వేణుగోపాల్ తెలిపారు. సైదాపురంలోని పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు.కేసులు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.సైదాపురంలోని పోలీస్ స్టేషన్ ను ఆత్మకూరు డీ.ఎస్పీ వేణుగోపాల్ మంగళవారం తనిఖీ చేశారు. స్టేషన్ లో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. వీలైనంత త్వరితగతిన కేసులు పరిష్కరించాలని ఎస్ఐ క్రాంతి కుమార్ కు సూచించారు.ఈ సందర్భంగా డీ.ఎస్పీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. సింగిల్ విండో పద్ధతిలో విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ లేని చోట గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు కమిటీ ఏర్పాటై బాధ్యతలు తీసుకోవాలని పేర్కొన్నారు. విగ్రహాల వద్ద డీజేలు వంటివాటిని ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి కుమార్, కోర్టు కానిస్టేబుల్ వెంకటరమణ, శ్రీలత, శ్రీను సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

### లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రి, లక్ష రూపాయలు ఆర్థిక సహాయం
### బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్




లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్, 3 తరణం విలేఖరిమండలంలోవిద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.లక్కిరెడ్డిపల్లె మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని లైంగిక వేధింపులకు గురి కావడంతో బాలయోగి గురుకుల పాఠశాలను సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడడం క్షమించరాని నేరమని లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని తీవ్రంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే బాధితులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉ ఒటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి మంత్రివర్యులు ప్రభుత్వం తరఫున, తన సొంత డబ్బు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థిని చదువుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 01,వ తేదీ ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన ఇంతవరకు తమ దృష్టికి రాలేదని ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతమైతే గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేసి ఇంటికి పంపడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ భర్త ను లక్కిరెడ్డిపల్లె పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# విద్యార్థినీలు లైంగిక వేధింపులకు గురవుతున్న కూడా పట్టించుకోని డిసిఒ మాధవిలతను ప్రభుత్వానికి సరెండర్ చేయాలి

### పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న



లక్కిరెడ్డిపల్లె , సెప్టెంబర్ 3 తరణం విలేఖరిమండల పరిధిలో ఉన్న అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు రక్షణ కరువైందని అందుకే స్వయానా ప్రిన్సిపాల్ భర్తనే విద్యార్థినికి లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన చోటు చేస్తుందని ఇలాంటి ఘటనలు జిల్లాలో జరుగుతున్న అంబేద్కర్ గురుకుల పాఠశాల సమన్వయకర్త మాధవిలత ప్రేక్షక పాత్రలో ఉండి ప్రతినెల మామూలకు అలవాటు పడ్డారని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మండిపడ్డారు.లక్కిరెడ్డిపల్లెలో ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ గురుకుల పాఠశాలల సమన్వయకర్త మాదివి లత బాధ్యతలు చేపట్టినప్పుడండి పాఠశాలలో సమస్యలు అన్నమయ్య మరియు కడప జిల్లాలో గురుకుల పాఠశాలల విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రతి ప్రిన్సిపాల్ దగ్గర నుండి మామూలు ఇస్తున్నారని అందుకే విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం మెనూ ప్రకారం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి, రాంప్రసాద్ రెడ్డి



రామపురం, సెప్టెంబర్ 3 తరణం విలేఖరిపాఠశాలలు, వసతిగృహాలలో కంప్లైంట్స్ బాక్స్ లు ఏర్పాటు చేయాలినీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రిప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న ధైర్యంగా ముందుకు వచ్చి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మల్లెపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామాపురం మండలం నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ఈ మధ్యకాలంలో పాఠశాలల్లో చదివే విద్యార్థినులపై లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్న వాటిని ఎదుర్కొనేందుకు ధైర్యంగా ముందుకు వచ్చి అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి అన్నమయ్య జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ద్యార్థుల సమస్యలు తెలియజేసినందుకు పాఠశాలలు మరియు వసతి గృహాలలో తప్పకుండా కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు.విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే సంబంధిత వ్యక్తులను ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా నేలకాండరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంత్రివర్యులు స్వయంగా పరిశీలించి అన్నం సరిగా ఉడకలేదని, నాణ్యతగా లేదని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచి ప్రతి పాఠశాల, గృహాలను తరచూ విజిట్ చేయడం జరుగుతుందని మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ ఘనంగా జన్మదిన వేడుకలు




నెల్లూరు సెప్టెంబర్ 2(తరణం బ్యూరో )స్వచ్ఛఆంధ్ర సంస్ద మాజీ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ జన్మదిన వేడుకలు గూడూరు పట్టణంలో ఘనంగా జరిగాయి.పొనకా దంపతుల అభిమానులు,నాయకులు,ఉద్యోగులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ క్రమంలో భాగంగా పట్టణంలోని కరణాలవీధిలో ఉన్న పారిశ్రామిక వేత్త పొనకా శివకుమార్ రెడ్డి నివాసంలో దేవసేనమ్మ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.పట్టణంలోని కరణాలవీధిలో ఉన్న ప్రముఖ పారిశ్రామిక వేత్త పొనకా శివకుమార్ రెడ్డి నివాసంలో..స్వచ్ఛఆంధ్ర సంస్ద మాజీ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.పొనకా దంపతుల అభిమానులు,నాయకులు,ఉద్యోగులు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు..ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ షంషీరా,ముని,సాయి తదితరులు మాట్లాడుతూ..పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దేవసేనమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పురపాలక సంఘం చైర్ పర్సన్ గా ఆమె అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు.మళ్ళీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో దామోదర్ రాజు,వాసుదేవ రాజు, వనిత, ఇమ్రాన్, అశోక్, కబీర్, శివరాం,శ్రీరాం కుమార్,ప్రవీణ్,శ్రీనివాసులు,శ్యామ్,శివాభి చానెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి, కేంద్ర నిధుల సాధనకు పాలక, ప్రతిపక్షాలు పోరాడాలి

**-కార్పొరేట్లు, ఫాసిస్టులు ఒకటైతున్నారు.**
**ప్రజా ప్రతిఘటనలు రావాలి.**
**-ఇజ్రాయిల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ లక్ష్యం పాలస్తీనా ప్రజలపై దాడుల సినిమాలను నిషేధించడమే.**
**-శ్రీలంక, బంగ్లాదేశ్ తోలుబొమ్మల పాలనలను ప్రజలు కూల్చారు.**
**-కేరళ హేమ కమిటీ తరహాలో తెలుగు సినిమా లైంగిక దోపిడి ల పై ప్రభుత్వాలు కమిటీలు వేయాలి.**
**-మోడీ 3వ దఫా ప్రభుత్వం న్యూక్లియర్ పవర్ వృద్ధికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయింపులు ప్రమాదకరం.**
**-కుల గణన చేయకుండా, ఉప కులాల అభివృద్ధి ప్రభుత్వాలకు అసాధ్యం.**
**-జిల్లాలో టిడిపి ఎన్నికల వాగ్దానం భూకబ్జాకోరులపై పి.డి.యాక్ట్ , ల్యాండ్ గ్రాబింగ్ కేసులు ఎందుకు నెరవేర్చరు.**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.**



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు-03-(తరణం విలేఖరి)-సెప్టెంబర్ మూడవ తేదీ మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పోరుమామిళ్ల మండల కమిటీ కార్యదర్శి ఎన్.భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్.గౌసియా బేగం ప్రిన్సిపల్ గా రెండవరోజు “శాస్త్రీయ రాజకీయ శిక్షణా తరగతుల”ను సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడుతూ... 2024లో ప్రపంచంలోని 64 దేశాలలో ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో 53 దేశాలలో కార్పొరేట్ సంస్థలు, స్థానిక ఆయా దేశాల్లోని ఫాసిస్టు పార్టీలు ఒకటవుతున్నారని వీరికి వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటనలు ఆయా దేశాలలో ప్రజల నుండి ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఇజ్రాయిల్ వరల్డ్ ఫిలిం ఫెస్టివల్ నడుపుతోందని, దీని లక్ష్యం పాలస్తీనా ప్రజలపై గడిచిన 10 నెలలుగా సుమారు 39,000 మంది పాలస్తీనా పౌరులపై ఇజ్రాయిల్ ఏకపక్ష యుద్ధ బాంబుల దాడులలో మరణించిన వారిపై సినిమాలు ప్రపంచవ్యాప్తంగా వచ్చాయని, వాటిని నిషేధించడానికి కుట్రపూరితంగా అమెరికా, ఇజ్రాయిల్, నాటో కూటమి ఉమ్మడిగాకలిసి ఈ ఇజ్రాయిల్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్ చేస్తున్నారని ఆరోపించారు. గడిచిన ఆరు నెలల కాలంలో శ్రీలంక, బంగ్లాదేశ్ లలో తోలుబొమ్మల పాలనలు అక్కడిప్రజల తిరుగుబాటుతో కూలిపోయాయని, ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు, అక్కడి ప్రభుత్వాలను తిరిగి స్వేచ్ఛగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మోడీ మూడవదశ ప్రధానమంత్రి అయిన తర్వాత బిజెపి ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో అధిక నిధులు “న్యూక్లియర్ పవర్ అభివృద్ధికి” కేటాయింపులు చేస్తున్నారని ఇది ప్రమాదకరమైన పరిణామం అన్నారు. కేరళ సిపిఎం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హేమాకమిటీ తరహాలో తెలుగు సినిమా రంగంలో లైంగిక దోపిడీపై స్థానిక తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విచారణ కమిటీలు వేసి, నివేదికలు తెప్పించుకొని, స్త్రీల రక్షణకు సినీ పరిశ్రమలో చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో కులగణన చేయకుండా ఉపకులాల అభివృద్ధి ప్రభుత్వాలకు అసాధ్యమని, ఈ విషయం సుప్రీంకోర్టు 7 మందితోకూడిన బెంచ్ ప్రస్తావన చేయకపోవడం దురదృష్టకరమన్నారు. 2021లో జరగాల్సిన దేశ జనగణనతో పాటు, కులగణన చేయకుండా కేంద్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా దాటేస్తూ వస్తోందని ఇది దేశ ప్రజలు గమనిస్తున్నారని వారు తెలిపారు. ఇది రాజ్యాంగ లక్ష్యాల ఉల్లంఘనే అన్నారు. దేశంలో రాజధానిలేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒకటేనని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర నిధుల సాధనకు, రాష్ట్రంలోని పాలక టిడిపి, ప్రతిపక్ష వైసిపి పోరాడాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల వాగ్దానం భూకబ్జాకోరులపై పి.డి.యాక్ట్, ల్యాండ్ గ్రాబింగ్ కేసులు పెడతామని నమ్మబలికి, ఓట్లు వేయించుకొని గెలిచి నేడు విస్మరిస్తున్నారని, ప్రజలను మభ్యపెట్టడానికి చెత్త రాజకీయాలు చేస్తున్నారని ఇది సరైనది కాదని, ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని జిల్లా ప్రభుత్వ యంత్రాంగంపై ఆ రకమైన సర్వేలు, రిపోర్టులు, తెప్పించుకొని పరిశీలించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఒంటరి మహిళల భూముల భూ కబ్జాలపై కేసు నమోదుచేసి బాధితులకు అండగా నిలవాలని వారు కోరారు. పోరుమామిళ్ల ప్రాంతంలో ఎదురు ఆధారిత పేపర్ పరిశ్రమ, బైరైటీ ఆధారిత రంగులపరిశ్రమ, బంకమట్టి ఆధారిత జాడీల పరిశ్రమలు ఏర్పాటుచేసి ఈ ప్రాంత యువతకు ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ రామ్మోహన్, సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ సభ్యులు గౌసియాభేగం,బీబి, ఓబులమ్మ , రవి, రమణయ్య, రత్నమయ్య. కాలనీ వాసులు తదిరులుపాల్గన్నారు.

# పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యం లో స్వచ్ఛత కా పహాడ్.

**ఎంపిడిఓ భాను ప్రసాద్.**



మదనపల్లి సెప్టెంబర్ 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత కా పహాడ్ కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ బాలికల పాఠశాల నందు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగిందని ఎంపిడిఓ భాను ప్రసాద్ పేర్కొన్నారు. అలాగే మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొనడం జరిగిందన్నారు. అదే విధంగా మిడ్ డే మీల్స్ కార్యక్రమము నందు ఎంఈఓ లు ప్రభాకర్ రెడ్డి, రాజ్ గోపాల్ లో కలసి విద్యార్థులకు బోజనము వడ్డించి విద్యార్థులతో మధ్యాహ్న బోజనము పై వారి అభిప్రాయము తీసుకోవడము జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యం ఆర్ సి లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం

**పాఠశాలలో విద్యార్థులు ఇష్టంగా తినే ఆహారాన్ని ప్రతిపాదనలు తయారు చేయండి..**
**కలెక్టర్ ఆనంద్**



నెల్లూరు సెప్టెంబర్ 3(తరణం బ్యూరో )జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పాఠశాల విద్యార్థులకు రుచిగా సుచిగా ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం అమలుపై మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల తల్లుల కమిటీ చైర్పర్సన్లు, కుకింగ్ ఏజెన్సీలకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో 2వేల570 పాఠశాలల్లో 1 లక్ష 66వేల 56 మంది విద్యార్థులు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం తీసుకుంటు న్నారన్నారు. మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల హాజర శాతాన్ని పెంచాలన్నారు. జిల్లాలో స్థానిక పరిస్థితులను బట్టి పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార మెనూలో మార్పులు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోనిపాఠశాలల్లో విద్యార్థులు కోరిన విధంగా మధ్యాహ్నం బడి భోజనంలో మార్పులు చేయాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులు ఇష్టంగా తినే ఆహారాన్ని అందించడానికి అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన సూచించారు. పాఠశాల తల్లుల కమిటీ చైర్ పర్సన్ లు పాఠశాలల వాతా వరణంలో మార్పులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ , మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, కుకింగ్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు అండగా రిటైల్ అండ్ హోల్సేల్ మెడికల్ షాప్స్.

**మదనపల్లి నుండి విరివిగా మందులు వితరణ.**
**మదనపల్లి ఔషధ తనిఖీ అధికారి పి కేశవరెడ్డి పర్యవేక్షణ.**



మదనపల్లి సెప్టెంబర్ 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వైద్య ఆరోగ్యశాఖ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితులకు తమ వంతు సాయంగా మదనపల్లి ఔషధ తనిఖీ అధికారి పి. కేశవరెడ్డి సూచనలతో అన్ని మెడికల్ షాప్స్ రిటైల్ అండ్ హోల్సేల్ యాజమానుల తో మాట్లాడి అన్ని మందులు సమాకూర్చే వరకు ఎంతో శ్రమించడం తో పాటు సేకరించిన మందులు ను భద్రంగా ప్యాక్ చేపించి ప్రత్యేక వాహనం లో సోమవారం మందులు పంపడం జరిగింది. వరదలు సమయం లో ప్రజల రోగాలు బారిన పడకుండ వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ఏంతో మంది దాతలు ముందు కొచ్చి ఉచితంగా మందులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఔషధ తనిఖీ అధికారి పి కేశవరెడ్డి మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల ప్రాణాలను కాపాడటం కోసం మానవత్వాన్ని చాటిన మదనపల్లి రిటైల్ అండ్ హోల్సేల్ దుకాణ దారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సత్య నారాయణ మెడికల్స్ నిర్వాహకులు సత్య ప్రసాద్ మాట్లాడుతూ వరదల సమయం లో బాధితులు కు తాము సైతం అండగా నిలవడానికి అవకాశం కల్పించిన మదనపల్లి ఔషధ తనిఖీ అధికారి పి కేశవరెడ్డి మరియు కార్యాలయం సిబ్బంది హరినాథ్ కి హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నా మన్నారు.

# వరదల్లో జగన్మోహన్ రెడ్డి బురద రాజకీయాలు అర్ధ రహితం.

**బుడమేరుకు గేట్లు వున్నాయని స్థానిక ప్రజలకే తెలియదు.**
**జగన్మోహన్ రెడ్డి మాత్రమే తెలుసు.**
**ఆర్జే వెంకటేష్ ఎద్దేవా.**



మదనపల్లి సెప్టెంబర్ 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :విజయవాడ విపత్తులో సిఎం చంద్రబాబు నాయుడు 75 ఏళ్ళ వయస్సులో కుడా రాత్రి, పగలు కష్ట పడి సాధారణ పరిస్థితుల్లో కి తీసుకుని రావడానికి చేస్తున్న కృషి యావత్ భారతదేశం అభినందిస్తుంటే జీర్ణించు కొలేని మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా బురద రాజకీయలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ఎద్దేవా చేశారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సియం తీరుపై ముడిపడ్డారు. 123 సంవత్సరాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విజయవాడలో ఒకే రోజు 27 సెంటీమీటర్ల వర్షం పడటం జరిగిందన్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో సుమారు రెండు లక్షల 60 వేల మందికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యా యన్నారు. ఈ స్థితిలో సిఎం చంద్రబాబు నాయుడు స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితి చక్కదిద్దడానికి చర్యలు చేపట్టారు. ఇది జీర్ణించు కోలేని జగన్మోహన్ రెడ్డి బాధితుల పరామర్శకు వెళ్ళి బురద రాజకీయలు చేయడం, శవాల మీద పేలాలు ఏరుకుని విధంగా వుందని విమర్శించారు. అసలు బుడమేరుకు గేట్లు వున్నాయనే సంగతి స్థానిక ప్రజలకే తెలియదు కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రమే తెలుసునని ఎద్దేవా చేశారు.చంద్రబాబు నాయుడు ఇంటి కోసం బుడమేరు గేట్లు మూసి వేశారని చెప్పడం ఆయన అవగాహన రాహిత్యానికి, నిదర్శనం అన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ లో సిఎం చంద్రబాబు నాయుడు ను మించిన వారు లేరన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు హెలికాప్టర్లు తెప్పించి సహాయక చర్యలు చేపట్టడం, నిరాశ్రయులైన వారికి ఆహారం అందించడం, రెండు రోజులలోనే సాధారణ స్థితికి చేరుకునే విధంగా చేయడం సిఎం చంద్రబాబునాయుడు కే సాధ్యమైందన్నారు. మరో వైపు జగన్మోహన్ రెడ్డి బురద రాజకీయలు ఓ వైపు ,రాజధాని అమరావతి పైన విషం చిమ్ముతూ అమరావతి మునిగిపోయింది, హైకోర్టు నీట మునిగిపోయిందని అసత్య ప్రచారం చేయడం దారుణం అన్నారు. ఇప్పటికైన రాజకీయలు మాని ప్రజలకు సాయం చేయడానికి జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకు రావాలని హితవు పలికారు.

# నెల్లూరులో దారుణ హత్య



నెల్లూరు సెప్టెంబర్ 3(తరణం బ్యూరో )నెల్లూరు నగరంలో వరుస హత్యలుజరుగుతున్నాయి..రోజుల వ్యవధిలోనే మరో హత్య జరగడంతో నగరం ఉలిక్కిపడింది.. రామలింగాపురం వంతెన వద్ద పౌలు అనే యువకుడిని పది మంది కలిసి కత్తులతో దారుణంగా హత్య చేశారు.సంఘటనా స్థలిని డీ.ఎస్పీ శ్రీనివాస రెడ్డి, సీఐ సాంబశివరావు పరిశీలించారు.నెల్లూరు నగరంలోని రామలింగాపురం వంతెన వద్ద పౌలు అనే యువకుడిని సోమవారం రాత్రి పది మంది యువకులు కలిసి కత్తులతో దారుణంగా హత్య చేశారు.మృతుడు పౌలు స్వగ్రామం ముత్యాలపాళెం ప్రాంతం.. ఆర్థిక లావాదేవీలు, పాత కక్షల నేపద్యంలో ఈ హత్య జరిగినట్లు తెలుస్తోంది. హత్యకు పాల్పడిన వారు బిట్రగుంట ప్రాంతానికి చెందిన పది మందిగా సమాచారం. నగరంలోని రామలింగాపురం ప్రాంతంలో ఇటీవల కాలంలో రవి అనే వ్యక్తిని కూడా ఆరుమంది కలిసి హత్య చేశారు. ఈ హత్య జరిగిన రోజులు గడవక ముందే మరో హత్య జరగడం నగరంలో సంచలనంగా మారింది. సంఘటనా స్థలిని డీ.ఎస్పీ శ్రీనివాస రెడ్డి, సీఐ సాంబశివ రావులు పరిశీలించారు. హత్య జరిగిన తీరు పరిశీలించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని డీ.ఎస్పీ శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిన్నారంలో సిఐ, ఏస్ఐ తో కలసి పర్యటించిన. .మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్



పఠాన్ చేరు, సెప్టెంబర్ 03 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ జిన్నారం మండలం వావిలాల గ్రామంలో భారీవర్షాలు కురుస్తున్న సందర్భంలో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు పొంగుతున్న సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు జిన్నారం సిఐ సుధీర్, ఏస్ఐ నాగలక్ష్మి లతో కలిసి జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గ్రామంలలో పర్యటించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ..వావిలాల పిర్ల చెరువు నిన్నడంతో చుట్టుపక్కల గ్రామాలను అప్రమత్తంగా ఉండాలని ప్రజలను అప్రమత్తం చేశారు. మండలంలోని గ్రామాలలో పురాతనమైన భవనాలు శిధిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండవద్దని సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలని ప్రజలకు సూచించారు. మరో రెండు మూడు రోజులు భారీవర్షాలు కురుస్తాయని ప్రజలంతా అప్రమత్తంగా

ఉండాలని సూచించారు. అలాగే రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు విద్యుత్ వైర్లు చూసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని గ్రామంలో ఉన్న కరెంటు స్తంభాలకు దూరంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయద్దు అధికారులను ఆదేశించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

## 10 కోట్లు ఖర్చు చేశాం ఖానాపూర్ రివ్యూ లో వెల్లడి



నిర్మల్ సెప్టెంబరు3(తరణం బ్యూరో )భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి గతేడు ప్రమాదంలో ఉన్న కడెం ప్రాజెక్టుకు ఇప్పటికే 10 కోట్లు ఖర్చు చేసి కాపాడుకున్నామన్నారు సోమవారం రాత్రినిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టవలసిన సహాయక చర్యలపై వివిధ శాఖల అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలు వరదల వలన కడెం ప్రాజెక్టుకు నష్టం వాటిల్లకుండా దాదాపు 10 కోట్ల రూపాయలను ఖర్చు చేసి గేట్లు, ఇతర మరమ్మత్తుల పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంతా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయక చర్యలను చేపట్టాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల వలన దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు, బ్రిడ్జిల వివరాలు, చేపట్టిన సహాయక చర్యలను సంబంధిత శాఖల ఆదికారులతో సమీక్షించారు. వరదల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యారోగ్య శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి వ్యాధులు ప్రబలకుండా నియంత్రించాలన్నారు. వర్షాలు ముగియగానే చేపట్టవలసిన చర్యలకు సంబంధించి ప్రణాళికలను వెంటనే పూర్తి చేయాలన్నారు. అధికారులంతా వారి కేంద్ర కార్యాలయాల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రత్యేకాధికారులంతా వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు మంత్రికి తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చేపట్టిన చర్యలకు సంబంధించిన వివరాలను మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఆర్వో భుజంగ్ రావ్, డీఎస్పీ గంగారెడ్డి, నిర్మల్, ముదోల్ ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి

## ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
## కడెం ప్రాజెక్టు ను సందర్శించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ శ్రీధర్ బాబు



ఖానాపూర్( కడం) 3(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు.సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి కడెం ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు లోని వరద నీరు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వర్షాల కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. జిల్లాలోని ఖానాపూర్, దస్తురాబాద్, పెంబి మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయినందున నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ మంత్రికి వివరించారు. కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెరువులో వాగుల సమీపంలోకి ప్రజలు వెళ్లకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. రోడ్లపై వాగులు ప్రవహిస్తున్న చోట్ల బారికేడ్ లు ఏర్పాటు చేసి ప్రజలు, వాహనాలు వెళ్లకుండా జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డి ఆర్ ఓ భుజంగరావు, ఆర్డీఓ లు రత్న కళ్యాణి కోమల్ రెడ్డి, డిఎస్పి గంగారెడ్డి, పోలీసు రెవెన్యూ నీటిపారుదల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## పాల్గొన్న..ఇన్చార్జి డాక్టర్ మాధవ రెడ్డి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ ఇంఛార్జి డాక్టర్ మాధవరెడ్డి నేతృత్వంలో అంగరంగా వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గ ఇంఛార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ 122 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ సాహు ఆధ్వర్యంలో విశిష్ట అతిథిగా హాజరై దీనబంధు కాలనిలో బీద, పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం హైదర్ నగర్ 123 డివిజన్ అధ్యక్షులు సిరా రాజేష్, జల్సా యూత్ సంయుక్తంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ..పవన్ కళ్యాణ్ ఆశయాలను తెలంగాణ వ్యాప్తంగా ముందుకు తీసుకెళ్లే విధంగా, పార్టీని గ్రామ స్థాయి లో బలోపేతం చేసేందుకు మరింతగా కృషి చేయాలని తద్వారా రాజ్యాధికారం అట్టడుగు వర్ణ వర్గాలకు అందించాలన్న పవన్కళ్యాణ్ ఆశయ సాధనకు దోహద పడుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ వివిధ డివిజన్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, వీర మహిళలు, జన సైనికులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# భాదితులకు అండగా సీఏం సహాయనిధి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అల్విన్ కాలనీ డివిజన్ లోని ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ బస్తికి చెందిన టి.వీరేశ్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ని సంప్రదించగా సీఏం సహాయనిధికి దరఖాస్తు చేయించి (సీఏం ఆర్ ఎఫ్ – ఎల్ ఓ సి) ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి అందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి, రవి, వెంకన్న, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భరితంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లను తొలిగించాలని..కాలనీ వాసులు విజ్ఞప్తి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ మియాపూర్ డివిజన్ లో మాక్త మహబూబ్ పేటలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ వైర్లు ఇండ్లకు ఆనుకొని కిందకు వేలాడుతున్నాయి. ధీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వర్షా కాలం కారణంగా ప్రమాదాలను నివారించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకొని వైర్లను సరిచేయాలని కోరుతున్నారు. ప్రజలు ప్రమాదాల భారిన పడక ముందే సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు, ప్రజలు కోరుతున్నారు.

# పనోరం కాలనీలో వీధి దీపాలను ప్రారంభించిన..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం నుండి ప్రణీత్ పనోరమ కాలనీ వరకు 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రీట్ లైట్లను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారులలో వీధి దీపాల ఏర్పాటుకు ప్రణాళిక బద్దంగా నిధులు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ చంద్రకళ గోపాల్, కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, చౌటకూరి మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వరదలో చిక్కుకున్న వ్యక్తిని ప్రాణాలకు తెగించి కాపాడిన జిల్లా పోలీసులు

### మెదక్ జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి

( మెదక్ జిల్లా) సెప్టెంబర్ 03 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోమెదక్ జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరద పోటెత్తుతోంది.. చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.. రోడ్లు, లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఎక్కడ చూసినా వరద నీరే కనిపిస్తోంది.. కొన్ని ప్రాంతాల్లో భారీ వరదలతో.. గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో.. జనజీవనం స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు మొత్తం జలదిగ్బంధమయ్యాయి. అయితే.. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అధికారులు, జిల్లా పోలీసు సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. నిరంతరాయంగా పనిచేస్తూ.. వరదల్లో చిక్కుకుపోయిన ప్రజల్ని రక్షిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయితే.. వరద నీటిలో చిక్కుకున్న ఓ వ్యక్తిని కాపాడేందుకు.. ఈ రోజు మెదక్ జిల్లా పోలీసులు, గ్రామ యువకులు తమ ప్రాణాలను పణంగా పెట్టారు.. ఈ ఘటన మెదక్ జిల్లా టెక్మాల్ పోలీస్ స్టేషన్ పరిది గుండు వాగులో చోటుచేసుకుంది. వాగు పొంగిపొర్లుతుండగా.. అటుగా వెల్లిన ఓ వ్యక్తి నీటిలో కొట్టుకుపోయాడు.. సమచారం అందుకున్న మెదక్ జిల్ల పోలీసులు వెంటనే స్పందించారు. టెక్మాల్ పోలీస్ స్టేషన్ పరిది గుండు వాగులో 45 ఏళ్ల ఓ వ్యక్తి బ్రిడ్జిని దాటడానికి ప్రయత్నిస్తూ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. వాగులో కొట్టుకుపోతూ.. వాగు లోపల ఓ బండ రాయిని పట్టుకొని ఆగిపోయాడు.. ఈ క్రమంలో అతడిని గమనించిన మెదక్ జిల్లా సబ్యుడు మహేష్ హెచ్.జి 96 గారు వెంటనే రంగంలోకి దిగారు.. జిల్లా సబ్యుడు మహేష్ హెచ్.జి 96 గారు మరో ఇద్దరు యువకులు తాడు సహాయంతో కల్వర్టు



మధ్యలోకి చేరుకోగా, అందరూ ఒక జట్టుగా ఏర్పడి.. ఆ వ్యక్తిని వరద ప్రవాహం నుంచి తాడు సహాయంతో బయటకు తీసుకువచ్చారు. ఆ వ్యక్తిని నెమ్మదిగా నీళ్లలోంచి బయటకు తీసి సురక్షితంగా వాగులో నుండి బయటకు తీశారు. తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వాగులో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన జిల్లా సబ్యుడు మహేష్ హెచ్.జి ని యువకులను జిల్లా సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించినారు. ఈ కార్యక్రమం పాల్గొన్న క్యుఆర్టి మెదక్ జిల్లా, సబ్యులు 1). బండి శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్2). సురేష్ నాయక్ పోలీస్ కానిస్టేబుల3). కృష్ణ పోలీస్ కానిస్టేబుల్4). రమేష్ పోలీస్ కానిస్టేబుల్5). మహేష్ హోమ్ గార్డ్ గారు తదితరులు పాల్గొన్నారు

# పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి, నవరాత్రులు సాంప్రదాయంగా ఉండాలి

### శాంతి కమిటీ సమావేశంలో పలువురు వెల్లడి




ఖానాపూర్ సెప్టెంబర్ 3(తరణం బ్యూరో ) రానున్న వినాయక చవితి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శాంతి కమిటీ సమావేశంలో పలువురు కోరారు ఖానాపూర్ పట్టణంలోని సీఎం రావు ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగింది సమావేశంలో స్థానిక ఎస్సై జి లింబాద్రి తాసిల్దార్ మామిడి శివరాజు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికిని దయానంద్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కౌన్సిలర్ కిషోర్ నాయక్ అబ్దుల్ కలీం బిజెపి పట్టణ అధ్యక్షులు నాయన సంతోష్ పర్కి సురేష్ విద్యుత్తు ఫైర్ అధికారులు ఖానాపూర్ పట్టణ గణేష్ మండలి మండల స్థాయి గణేష్ మండలిల నిర్వాహకులు పాల్గొన్నారు ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం 7న జరగబోయే వినాయక చవితి ప్రతిష్టపన ఉత్సవాలను ప్రశాంతంగా అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని అలాగే నిమజ్జనం రోజున ఎటువంటి సంఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత గణేష్ మండపాల అధ్యక్షులు, సభ్యుల పైన ఆధారపడి ఉంటుందని అలాగే వినాయక మండపాలు వేసేటప్పుడు విద్యుత్ వైర్లు చూసుకుంటూ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ వైర్లకు దూరంగా మండపాలు వేసుకోవాలని మున్సిపాలిటీ పాలకవర్గం తరపున వినాయక నిమర్జనం రోజున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు శాంతి పద్ధతులకు భంగం వాటిల్లకుండా సంప్రదాయ సిద్ధంగా రాత్రులతోపాటు నిమజ్జనం జరగాలని ఎస్సై జి లింబాద్రి కోరారు కులాల మతాల కతీతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు యం సురేష్ అన్నారు అగ్ని ప్రమాదం జరగకుండా నివారణ సూచనలు తెలిపారు

# అధికారుల నిర్లక్ష్యం తో జలకళ లేని చెరువులు.

### వృధాగా రోడ్లపై పారుతున్న వరద నీరు....

అల్లాదుర్గం (తరణం విలేఖరి)సెప్టెంబర్ 3.అధికారుల నిర్లక్ష్యం తో వరద నీరు వృధాగా పోతుంది .నాలుగు రోజులుగా కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొరులతో చెరువులకు చేరాల్సిన నీరు వృధాగా రోడ్లపై పాడుతుంది .దీంతో చెరువులను నిండడం లేదు వరద నీరు వృధా పోకుండా ఒడిసిపెట్టి నీటిని నిలువలు ఉండేలా చూడాలని సీఎం ఓవైపు ప్రకటన చేస్తున్నారు. సంబంధిత అధికారులు చెరువుల కట్టలను పటిష్టంగా ఉన్నాయా లేదా చూడాల్సింది చెరువుకు నీరు పోయే కాలువల పరిస్థితిని పర్యవేక్షించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వివరిస్తున్నారు. వీరి నిర్లక్ష్యం వల్ల వరదల నీరు వృధాగా రోడ్లపై పారుతూ రైతుల పొలాల నుండి వరద నీరు వెల్లడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్నట్లు రైతులు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రమైన అల్లాదుర్గంలో కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద పటేల్ చెరువు జల కల సంతరించుకోవాల్సింది ఉంది. చెరువు కాలువలకు మరమ్మత్తులు చేయాల్సిన అధికారులు గత రెండు సంవత్సరాలుగా పట్టించుకోకపోవడంతో కాలువల ద్వారా వచ్చే వరద,వాగు నీరు చెరువుకు చేరుకోవాల్సింది పోయి వృధాగా రోడ్లపై పారుతుంది. అల్లాదుర్గం పట్టణ రైతులకు ప్రధాన జీవన ఆధారమైన పెద్ద పటేల్ చెరువు నీరుతో నిండితే ఆయకట్టు కింద 200కు పైగాఎకరాల పంట పొలాలు పండించుకోవచ్చు నని రైతులు తెలిపారు. ఈ చెరువుకు మండలంలోని చేవెళ్ల ,ఇటిక్యాల, అల్లాదుర్గం గ్రామాల్లో కురిసిన వర్షాలకు కోమటికుంట చెరువులోకి నీరు చేరి అటు నుండి ఆపుకుంటా మీదుగా బట్టి కుంట చెరువులోకి నీరు చేరుతుంది అటు నుండి నేరుగా కాలువల ద్వారా పెద్ద పటేల్ చెరువులోకి నీరు చేరుతాయి. ఈ చెరువులో నీరు నిండితేనే ఆయకట్టు కింద రైతులు పంట పొలాలు పండించుకునే అవకాశం ఉంది. గత రెండు సంవత్సరాలుగా బట్టి కుంట చెరువు నుండి పెద్ద పటేల్ చెరువులోకి మీరు పోయే ప్రధాన కాలువ మట్టి రాళ్లతో పూడ్చిక పోవడంతో పెద్ద పటేల్ చెరువులోకి సరిగా మీరు చేరక బట్టి కుంట చెరువు అలుగు ద్వారానే నీరు అల్లాదుర్గం బస్టాండ్ నుండి మెయిన్ రోడ్డుకు పోయే మధ్యలో బీటీ రోడ్డుపై నుండి పెద్ద ఎత్తున వరద నీరు వృధాగా పోతున్నాయి. దీంతో మంగళవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి బీటీ రోడ్డుపై నుండి వరద నీరు అధికంగా ప్రవహించడంతో అల్లాదుర్గం ప్రజలు మెయిన్ రోడ్డుకు వెళ్లాలన్న భయాందోళనలు చెందారు. రోడ్డుపై వరద ఉధృతంగా ప్రవహిస్తుంది. మంగళవారం ఉదయం నుండి 9 గంటల వరకు ప్రయాణికులకు, ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. రోడ్డుపై నుండి



పారుతున్న వరద దాటికి రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభం నేలకొరిగింది. వరద దాటికి చెరువులు జలకళ సంతరించుకోవాల్సింది ఉంది. కానీ సంబంధిత ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల చెరువులకు వెళ్లే కాలువల పరిస్థితి పరమ అధ్వానంగా ఉంది. బట్టి కుంట చెరువు నుండి పెద్ద పటేల్ చెరువులోకి పోయే ప్రధాన కాలువ మట్టి రాళ్లతో కూడుకపోవడంతో కాలువల ద్వారా రావలసిన నీరు రాక వృధాగా మరోవైపు రోడ్లపై నుండి పారి పంట పొలాలు కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. చెరువులకు పోయే ప్రధాన కాలువలను మరమ్మత్తులు చేయాలని పూడిక పేరుకుపోయి నీరు వచ్చే పరిస్థితి లేదని అల్లాదుర్గం రైతులు ఇరిగేషన్ అధికారులకు పలుసార్లు దృష్టికి తీసుకుపోయిన వారు పట్టించుకోకపోవడంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వరదల దాటికి కాలువ ద్వారా పోవలసిన నీరు పోకుండా మరోవైపు బీటీ రోడ్లపై నుండి వృధాగాపారి రైతులకు నష్టం చేకూర్చే విధంగా జరుగుతుంది. చెరువు కట్టల మరమ్మత్తులు కాలువల మరమ్మత్తులు చూసుకోవలసిన సంబంధిత అధికారులు కనీసం చెరువుల వైపు తొంగి చూడకపోవడం వల్లే చెరువులకు నీరు రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అధికారులు మండల సర్వసభ్య సమావేశాలకి పరిమితమవుతున్నారని కనీసం ఇతర సమయాల్లో చెరువుల పై దృష్టి సారించలేకపోతున్నారని రైతులు తెలిపారు నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై సంబంధిత ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని చెరువులకు నీరు పోయే ప్రధాన కాలువలకు మరమ్మత్తులు పూడికలను తీసి పెద్ద పటేల్ చెరువుకు నీరు చేరేలా చూడాలని సంబంధిత ఉన్నతాధికారులను అల్లాదుర్గం రైతులు కోరుచున్నారు.

# హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలసిపరిశీలించిన..కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో గల స్వర్ణపురి కాలనీ లో సమస్యల గురించి కాలనీ వాసులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలలో పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలసి పర్యటించి పలు సమస్యలను పరిశీలించడం జరిగినది అని, ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా హెచ్ఎంటి కాలనీలోని రోడ్లు డ్రైనేజీ లైన్లు పాడవడం జరిగినది అని, వెంటనే రోడ్లు డ్రైనేజీ మరమ్మతు పనులను చేపట్టి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకు వస్తామని, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సహకా రంతో కాలనీ లో నెలకొన్న అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరి స్తామని, కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యు జిడి పనులను, రోడ్లను త్వరి తగతిన పూర్తి చేస్తామని, మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని, దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి దేవేందర్ రావు, దశరథ్ రావు, విద్యానంద చారి, సురేష్, రమేష్ చంద్ర, నర్సింగ్ రావు, విరూపక్షయ్య, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిఎన్ఆర్ కాలనీ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటాం

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
### వరద ప్రాంతాల్ని పరిశీలించిన మంత్రి

నిర్మల్ సెప్టెంబర్ 3(తరణం బ్యూరో )భారీ వర్షాలు, వరదలతో సమస్యలను ఎదుర్కొంటున్న జిఎన్ఆర్ కాలనీ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల లతో కలిసి మంత్రి పర్యటించారు. భారీ వర్షాల నేపథ్యంలో వరద నీటి వలన ఏర్పడుతున్న ఇబ్బందులను కాలనీ ప్రజలు మంత్రికి వివరించారు. స్వర్ణ ప్రాజెక్టు కింద చెక్ డ్యామ్ నిర్మాణం, స్థానికంగా ఉన్న నాళాల ఆక్రమణ కారణంగా వరద నీరు సక్రమంగా ప్రవహించక నీరు కాలనీలోకి చేరుతుందని స్థానికులు మంత్రికి తెలిపారు. చెక్ డ్యామ్ వలన ప్రతి సంవత్సరం పంట పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో నిర్మల్ సమీప గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. చెక్ డ్యామ్ నిర్మాణాన్ని కుదించి, నాళా ప్రవాహ సామర్థ్యాన్ని పెంచి తద్వారా వరద నీటిని నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన రహదారి నుంచి కాలనీలోనికి సరైన రోడ్డు సదుపాయం లేకపోవడం వల్ల వర్షాలు కురిసినప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలు వరదలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధైర్యపడవద్దని, ప్రభుత్వం ప్రజలకు, రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. కాలనీవాసుల సమస్యలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి సాంకేతిక నిపుణులతో చర్చించి నివేదికను సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతుల సహకారం అవసరమని తెలిపారు. జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పి స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. భారీ వర్షాల హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా కాలనీ ప్రజలను ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించిన జిల్లా అధికార





యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. గత కొన్ని సంవత్సరాలుగా వరదల కారణంగా కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న నష్టాలు, సమస్యలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి తిలకించారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి జిఎన్ఆర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. గత కొన్నేళ్లుగా వర్షాకాలం వరదల వలన కాలనీవాసులు, నిర్మల్ చుట్టుపక్కల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారి సమస్యను పరిష్కరించాలన్నారు. నిర్మల్ పట్టణంలో వరద నీటి సమస్య పరిష్కారానికై ముఖ్యమంత్రిని కలవనున్నట్లు తెలిపారు. కాలనీ వాసులు, రైతుల సమస్యల పరిష్కారానికి తాము అన్ని విధాలుగా ప్రభుత్వానికి సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, డిఎస్పి గంగారెడ్డి, మునిసిపల్ కమిషనర్ రాజు, తహసిల్దార్ రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీవాసులు, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిల్వర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చెరువుల నిండిన నీరు.

### నీరును తొలగించిన అధికారులు....

అల్లాదుర్గం (తరణం విలేఖరి) సెప్టెంబర్ 3.కుండపోతగా నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం లోని చిల్వర్ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చెరువును తలపించేలా నీరు నిండి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు కలిగించాయి. వర్షం పడితే చాలు చుట్టుపక్కల నుండి వరద నీరు వచ్చి ఈ పాఠశాల ఆవరణలోనే చేరుతుంది. వర్షం పడితే చాలు పంట చేల నుండి, రోడ్లపై నుండి నీరు వచ్చి నేరుగా పాఠశాల ఆవరణలోకి చేరుతుంది. దీంతో పాఠశాల ఆవరణలో నీటితో చెరువును తలపించే విధంగా నీరు ఉంటుంది. ఈ పాఠశాలకు విద్యాబోధనకై వచ్చే విద్యార్థులు ఈ నీటి వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పాఠశాలలో నీరు వచ్చి చేరుతున్న ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రాకపోవడం ఆశ్చర్యంగా ఉంది. విద్యార్థుల సమస్యలను, బాగోగులను చూడాల్సిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పట్టించుకోకపోవడం విచారకరమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలను, పాఠశాల ఆవరణ బాగోగులను చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయునిపై ఎంతైనా ఉందని ,పాఠశాల ఆవరణలో వరదనీటితో చెరువుల నిండిపోయిన పాఠశాల హెచ్ఎం తనకేమి పట్టనట్లుగా వ్యవరించడం ఇదేమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో నీరు నిండిన సమాచారం తెలుసుకున్న సంబంధిత ఎంపీడీవో శంకర్ ,తాసిల్దార్ మల్లయ్య తమ సిబ్బందితో పాఠశాలకు చేరుకొని జెసిబి సహాయంతో కాలువ తీయించి పాఠశాలలో నిలిచిపోయిన నీరును తొలగించేలా చేశారు. పాఠశాల ఆవరణలో నీరును తొలగించి విద్యార్థులకు సౌకర్యంగా కలిగించిన ఎంపీడీవో శంకర్ ,తాసిల్దార్ మల్లయ్య, ఆర్ ఐ సందీప్, పంచాయతీ కార్యదర్శి లింగప్ప లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

04.09_Thur-Tharanam 1-8.qxd 9/3/2024 6:46 PM Page 7



# శబరీ జనసేవ ట్రస్ట్ చే దివ్యాంగులకు మరియు వృద్దులకు ఉచిత క్షౌరం.



మదనపల్లి సెప్టెంబర్ 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె మండలం కోళ్ళ బైలు పంచాయతీ అమ్మ చెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో చింతామణికి చెందిన శబరీ జనసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మరియు వృద్దులకు ఉచిత క్షౌరం చేశారు. మంగళవారం శబరి జనసేవ ట్రస్ట్ నిర్వాహకులు శబరి వారు వెలుగు సంస్థకు విచ్చేసి ప్రత్యేక పాఠశాలలోని దివ్యాంగులకు మరియు వృద్ధాశ్రమం లోని వృద్దులకు తన వంతు సాయంగా ఉచితంగా క్షౌరం చేశారు. వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి శబరి జనసేవ ట్రస్ట్ నిర్వాహకులు శబరిని, తాను చేస్తున్న సేవను అభినందించారు. ఈ సందర్భంగా శబరి మాట్లాడుతూ వెలుగు కు రావడం ఎంతో ఆనందంగా ఉందని ఈ చిన్నారులకు మరియు వృద్దులకు తన వంతు సాయం చేసి నందుకు ఎంతో తృప్తి గా ఉందని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ఇలాంటి సంస్థ ఉండడం ఎంతో హర్షించ దగ్గ విషయమని చెప్పారు. వెలుగు సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి మరియు కన్వీనర్ భాగ్యలక్ష్మీ శబరి జనసేవ ట్రస్ట్ నిర్వాహకులు శబరిని మొమెంటో ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వెలుగు ప్రిన్సిపాల్ పి. లీనా కుమారి, సోషల్ వర్కర్ యం. గీత, వార్డెన్ యం. స్వీటీ, చిన్నారులు, వృద్దులు మరియు సిబ్బంది పాల్గొన్నారు .

# ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

## -కామనురు శ్రీనివాసులు రెడ్డి,సిఐటియు.



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు-03-(తరణం విలేఖరి)-ఆశా కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఈరోజు కడప నగరంలోని డిఎంహెచ్ ఓ కార్యాలయంలో అదనపు డి ఎం హెచ్ ఓ అధికారి ఉమామహేశ్వరరావుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి అధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఆశావర్కర్స్కు వేతనాలు పెంచాలని 2024 ఫిబ్రవరి 9న రాష్ట్రప్రభుత్వం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీఓలు మరియు సర్క్యులర్స్ వెంటనే విడుదల చేయాలని కోరుతున్నామన్నారు. సదరు చర్చల నిర్ణయాలప్రకారం ఆశావర్కర్ల వేతనాలు వేంటనే పెంచాలని కోరుతున్నామనితెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆశా వర్కర్లకు విడుదల చేయవల్సిన ఒప్పంద జిఓలు తాత్కలికంగా నిలుపుదల చేశారని, ప్రస్తుతం ఎన్నికలు పూర్తయి కొత్త ప్రభుత్వము ఏర్పడినందున ఆ జి ఓ లు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పనిభారంతో అల్లాడుతున్న ఆశావర్కర్స్ సమస్యలపై సార్వత్రిక ఎన్నికలరీత్యా జాయింట్ మీటింగ్స్ జరగలేదు. ఫీల్డ్ వర్క్ సెంటర్ వర్క్, అదనపుపనులు, పనిచేయని సెల్ఫోన్ నెట్వర్క్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఒక గంట పర్మిషన్ కావాలన్నా, ఒకరోజు సెలవు కావాలన్నా అధికారుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తోందని,స్థానిక సమస్యల పరిష్కారానికి జిల్లాల్లో జాయింట్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలని, ఒప్పంద జీఓలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి రాజామణి మాట్లాడుతూఒప్పంద జీవోలు వెంటనే ఇవ్వాలని,60 సంవత్సరాలునిండిన ఆశాల రిటైర్మెంట్ను జీవోలు విడుదలయ్యే వరకూ ఆపాలని,రికార్డులు వెంటనే ఇవ్వాలని,స్థానిక రాజకీయ నాయకుల వేధింపులాపాలని, ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏఎన్ఎంలు వారు చేయాల్సిన పని ఆశా కార్యకర్తల మీద ఒత్తిడి చేయడం సరికాదని, పెరిగిన జనాభాకు అనుగుణంగా నూతనంగా ఆశా కార్యకర్తలను నియమించాలని, ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తలను పోస్టులను తక్షణం భర్తీచేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాన్ వెస్లీ పుట్టిన సందర్భంగా అన్నదానం.



కమలాపురం, సెప్టెంబర్ 3(తరణం విలేఖరి)కమలాపురం నగర పంచాయతీలో బైబిల్ వండర్స్ అధినేత డాక్టర్ జాన్ వెస్లీ (రాజమండ్రి)పుట్టినరోజు సందర్భంగా ఆయన కన్వీనర్, టీం సభ్యులు అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్.విజయ బాబు ఆధ్వర్యంలో రోడ్డు ప్రక్కన, బస్టాండ్ల, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో భిక్షటన చేసుకుంటూ ఉండేవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ బైబిల్ వండర్స్ అధినేత డాక్టర్ జాన్ వెస్లీ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వారి ఆకలి తీర్చడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే రాజమండ్రి తదితర ప్రాంతాలలో జాన్ వెస్లీ ఫౌండేషన్ ద్వారా అనేక వేల మందికి సహాయ సహకారాలు ఆయన అందజేస్తున్నారు. అంతేకాకుండా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో ఎన్నెన్నో జాన్ వెస్లీ ఫౌండేషన్ ద్వారా చేయాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను. అలాగే బైబిల్ వండర్స్ అధినేత డాక్టర్ జాన్ వెస్లీ అన్న కు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ అన్నదాన కార్యక్రమంలో సునీల్, లక్ష్మణ్, పండు తదితరులు పాల్గొన్నారు

# ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్ను పక్కాగా అమలుచేయాలి..

## ఎస్టిల ఆర్థిక పరిపుష్టికి ప్రాధాన్యత

## కలెక్టర్ ఒ. ఆనంద్



నెల్లూరు సెప్టెంబర్3(తరణం బ్యూరో )జిల్లాలో 2024-2025 ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్ను పక్కాగా అమలు చేసేందుకు ఆయా శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్ అమలుకు శాఖలవారీగా పొందుపరచాల్సిన నివేదికపై కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్టిల పరిపుష్టి కోసం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆయా శాఖల్లో కేటాయింపులు చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఎస్టీలకు ప్రయోజనాలు సమకూర్చడం, ఎస్టిల హెబిటేషన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూ ఎస్టిల ఆర్థిక బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, ఇళ్ల నిర్మాణాలు, తాగునీరు, విద్య, ఉపాధి కల్పన మొదల్కైన అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రధానంగా డ్వామా, డిఆర్డిఎ, ఆర్డబ్ల్యుఎస్, పిఆర్, ఆర్ అండ్ బి, పశు సంవర్ధక, వ్యవసాయ, ఉ ద్యానవనశాఖ, ఐసిడిఎస్శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల్లో ఎస్టీలకు అధికంగా ప్రయోజనం కల్పించేలా సబ్ ప్లాన్ను రూపొందించాలని సూచించారు. ఆయాశాఖల్లో కేటాయింపులతో పాటు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంటు ద్వారా మంజూరు చేసిన కేటాయింపులతో ఎస్టీల ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మూడు రోజుల్లో ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్ కు సంబంధించిన కేటాయింపుల నివేదికను తయారుచేసి ఐటీడీఏ అధికారులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పివో పరిమళ, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, డిఆర్డిఎ, డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్లు సాంబశివారెడ్డి, శ్రీనివాసులు, దయాకర్, రవీంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఉద్యానవనశాఖాధికారి సుబ్బారెడ్డి, డిఎంఅండ్హెచ్వో పెంచలయ్య, ఆర్అండ్బి, విద్యుత్శాఖల ఎస్ఈలు గంగాధర్, విజయన్, సిపివో రాజు, డీఈవో రామారావు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలంను సందర్శించిన సహాయ వ్యవసాయ సంచాలకులు.



కమలాపురం, సెప్టెంబర్ 3(తరణం విలేకరి) మంగళవారం న కమలాపురం మండలంలోని జంబాపురం గొల్లపల్లె గ్రామాలలో కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి పర్యటించి వరి పొలాలను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి మాట్లాడుతూ వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు వరి పొలంలో ఆశించి ఆకుల అంచులు వడలి ఆకులు ఎండిపోతాయని తెలియజేశారు. అంతేకాకుండా జింకు లోపలక్షణాలను గుర్తించి ఆకులకు ఇటుక రంగు మచ్చలు ఏర్పడి ఆకులను తుంచినా తగిలిన పెలుసుగా విరిగిపోతాయని జింకులోప లక్షణాలను తెలియజేశారు. బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు వచ్చిన వరి పొలాలలో నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించాలి అని తెలిపారు. రైతులు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు గాను 20 కేజీల పొటాష్ ఎరువును ఎకరాకు సాయంత్రం వేళలో పంట పొలాలకు వేసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా పంట వరి పంట పొలాలను ఆరబెట్టాలని తెలియజేశారు. వాతావరణం మార్పు తర్వాత ఎండ వచ్చిన యెడల మరల సాధారణ స్థాయికి వస్తుందని తెలియజేశారు. వరిలో జింకు లోప%శీ% నివారణకు గాను చిలేటెడ్ జింక్ సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి గ్రామ వ్యవసాయ సహాయకుడు మహేశ్వర్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది

# వైయస్సార్ జిల్లా పోలీసు సిబ్బంది బదిలీలు



కడప సెప్టెంబర్ 3 (తరణం క్రైమ్ రిపోర్టర్) వైయస్సార్ జిల్లాలో ఒకేసారి పెద్ద సంఖ్యలో ఏఎస్ఐలు, హెడ్కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల బదిలీ జరిగింది. ఒకేసారి 261 మందిని బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఒకే చోట దీర్ఘకాలికంగా పనిచేస్తున్నవారు, వివిధ అవినీతి అక్రమాలలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఈ బదిలీల్లో ఉ న్నట్లు సమాచారం. పోలీసుశాఖ ప్రక్షాళన చేసి పోలీసు వ్యవస్థను ప్రజలకు దగ్గరగా తెచ్చే భాగంలోనే ఈ బదిలీలు జరిగాయని పలువురు పేర్కొంటు న్నారు. ఏదీ ఏమైనా ఇంత పెద్ద ఎత్తున బదిలీలు కావడం విశేషం.

# కురవంక లో అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలి.

## పారిశుద్ధ్య పనులు చేయడం లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.

## క్షేత్రస్థాయి పర్యటనలో ఎమ్మెల్యే షాజహాన్ భాష.



మదనపల్లి సెప్టెంబర్ 3, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణ సరిహద్దుల్లో గల కురవంక లో చెత్త వేయడం వలన వర్షం పడిన సమయం లో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక అ నీరు ఇండ్లు లోకి చేరుతున్నా యని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన సంబంధిత అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్యం అద్వానంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఆరోగ్యకరమైన వాతావరణం నెల కొల్పాలని పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశించారు. పారిశుద్ధ్య విభాగంలో బాధ్యతారహితంగా వ్యవహరించే మున్సిపాలిటీ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది వైఖరిని ఖండిస్తూ విధులు సక్రమంగా నిర్వహించని వారిపై సస్పెన్షన్ వేటు వేస్తామని హెచ్చరించారు. గతం లో సమస్య తమ దృష్టి వచ్చిందని, తిరిగి మూడవ సారి సమస్య పునరావృతం కావడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీగింగ్, శానిటేషన్ అధికారులు సమన్వయం చేసుకొని ఎక్కడెక్కడ ఆక్రమణలు ఉన్నాయో వాటిని పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. సమస్య ఒక్క సారి వస్తానే పరిష్కారం కావాలని, తిరిగి మళ్ళీ మళ్ళీ రాకూడదన్నారు. అ ప్రాంతం లో ఒక రోడ్డు అవసరం ఉందని, దానిని వెంటనే వేయాలని ఆదేశాలు ఇచ్చారు. సమస్య లపై సకాలం లో అధికారులు స్పందించాలని, స్థానికంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాల పైన చర్యలు తీసుకో వాలన్నారు. అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఖాజాబీ, మునిసిపల్, సచివాలయం సిబ్బంది, నాయకులు నాగార్జున బాబు, శశి కుమార్, దుర్గ ప్రసాద్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

04.09_Thur-Tharanam 1-8.qxd 9/3/2024 6:46 PM Page 8



# భూసమస్యల పరిష్కారానికి.. రెవెన్యూ సదస్సులు చక్కటి అవకాశం

### -జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి





కడప, సెప్టెంబర్ 3 (తరణం బ్యూరో) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణ ద్వారా.. గ్రామాల్లో దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న భూసమస్యల పరిష్కారానికి.. ఒక చక్కటి అవకాశమని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సుల ప్రణాళిక, కార్యాచరణపై జేసీ అదితి సింగ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సామావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గౌరవ అతిధులుగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ... గ్రామాల్లో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో త్వరలో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఆ మేరకు జిల్లాలో ప్రణాళిక ప్రకారం నిర్ణయించిన తేదీలో, నిర్దేశించిన గ్రామంలో ఉదయం 9 గంIIల నుండి నిర్దేశించిన ప్రదేశంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ రెవెన్యూ సిబ్బంది ద్వారా రెవెన్యూ సదస్సులపై ముందుగా గ్రామాలలో కరపత్రాల పంపిణీ చేస్తూ.. టాంటాం వేయించడం ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.రెవెన్యూ సదస్సు నిర్వహణ అధికార బృందంలో మండల రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, మండల సర్వేయర్, దేవాదాయ శాఖ, వక్ఫ్ బోర్డు, రిజిస్ట్రేషన్ శాఖ, అటవీ శాఖ, పోలీసు అధికారులు, బ్యాంకర్లు మరియు వ్యవసాయ శాఖ ప్రతినిధులు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై అధికారుల దృష్టికి తీసుకురానున్నారన్నారు.గ్రామానికి సంబందించిన రెవెన్యూ రికార్డులన్నింటినీ పట్టాదారుల సమాచారం నిమిత్తం గ్రామ రెవెన్యూ అధికారి వద్ద గ్రామములో రెండు రోజులు ముందుగా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు.రెవెన్యూ సదస్సులలో మ్యూటేషన్లు, భూ వివాదములు, భూ ఆక్రమణలు మరియు 22 దుర్వినియోగం మొదలగు అంశాలపై గ్రామస్తుల నుండి అర్జీలను స్వీకరించి వెంటనే రశీదు జారీ చేయబడుతుందన్నారు. స్వీకరించబడిన అర్జీని అదే రోజు ఆన్ లైన్ లో నమోదు చేసి విచారించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సు నిర్వహించిన రోజు నుండి 40 రోజుల్లోగా.. విచారణకు వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో.. గతంలో పార్టీ లోగోలు, చిత్రాలతో జారీ చేసిన భూహక్కు పత్రాలను సేకరించి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు జారీచేయుటకు కూడా.. రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. రీసర్వే పూర్తి అయిన గ్రామంలో ఆర్.ఓ.ఆర్. రిజిస్టర్ ను చదివి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని.. అంతేంకాకుండా ఫ్రీ హోల్డ్ లాండ్స్ జీవో ప్రకారంగా అనుమతించబడిన పట్టాలపై ఫిర్యాదులు స్వీకరించబడుతాయన్నారురెవెన్యూ సదస్సుకు హాజరయ్యే మండల సర్వేయర్ సంబందిత విలేజ్ మ్యాపును, ఖచ్చితంగా తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. అవసరమైన చోట గతంలో రీసర్వే జరిపి పాతిన రాళ్లపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ రెవెన్యూ సదస్సులలో ఆర్డీవో స్థాయి నుండి గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఫారెస్ట్, ఎండోన్మెంట్, పోలీసు అధికారులతో పాటు.. రిజిస్ట్రేషన్ అధికారులు, బ్యాంకర్లు, సహకార బ్యాంకు అధ్యక్షులు, అనుబంధ శాఖల అధికారులు తప్పక హాజరై సమస్యలపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయిలో చర్చకు వచ్చిన సమస్యలను మండల, డివిజన్, జిల్లా స్థాయిలోనే పరిష్కారం చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఒకవేళ జిల్లా పరిధిలో పరిష్కారం కాకపోతే రాష్ట్రస్థాయిలో సమీక్షించడం జరుగుతుందన్నారురెవెన్యూ సదస్సుల పర్యవేక్షణ కోసం ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారి నియామకంతో పాటు.. జిల్లాలో జరిగే రెవెన్యూ సదస్సుల నిర్వహణపై పర్యవేక్షణ కోసం జిల్లాకు ప్రత్యేక అధికారిని కూడా రాష్ట్ర ప్రభుత్వం నియమించిందన్నారుజిల్లా వ్యాప్తంగా ఉన్న జెడ్.హెచ్.డి.సి. భూముల వివరాలను సేకరించి ఇప్పటివరకు ఆయా భూముల అనుభవదారులు ఇప్పటివరకు ఏవైనా ప్రభుత్వ లబ్ధి పొందివున్నారా అనే అంశాల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆర్డీవోలను జిలా కలెక్టర్ ఆదేశించారుఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు వెంకటపతి, శ్రీనివాసులు, చంద్రమోహన్, వెంకటేశ్వర్లు, సంబందిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర కీలకం

### ఏపీడబ్ల్యూజే రాజంపేట సమావేశంలో వక్తలు
### సమావేశానికి హాజరైన పలువురు
### రాజకీయ నాయకులు





రాజంపేట.సెప్టెంబర్. 3 (తరణం ప్రతినిధి)ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు లతో పాటు ఏపీయూడబ్ల్యూజే అన్నమయ్య, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, రామసుబ్బారెడ్డి, చిన్న పత్రికల కమిటీ అధ్యక్షులు చెన్నుపల్లి వెంకటరెడ్డిలు తెలిపారు. మంగళవారం రాజంపేట పట్టణం మన్నూరు సమీపంలోని తోట కళ్యాణ మండపంలో నిర్వహించిన ఏపీయూడబ్ల్యూజే రాజంపేట తాలూకా మహాసభ లకు వారు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాసభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రావడంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారని చెప్పారు. జర్నలిస్టులందరూ ఐక్యమత్యంగా ఎలక్షన్ తర్వాత ఒక చోటికి చేరి ఇలాంటి సభ నిర్వహించడం ఆనందాయకమన్నారు. జర్నలిజంలో తొమ్మిది అంశాలు ఉంటాయని వాటిని తూచా తప్పకుండా ప్రతి ఒక్క జర్నలిస్టు పాటించాలని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి అన్నివేళలా ముందు ఉంటామని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారని రాజంపేటలో మాత్రం ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదన్నారు. ప్రస్తుతం ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో తప్పకుండా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ జర్నలిస్టులు అన్ని రకాల వార్తలు రాస్తున్నారనీ, కానీ పరిశోధనాత్మక కథనాలు సక్రమంగా రావడంలేదని చెప్పారు. పరిశోధనాత్మక కథనాలు రాసినప్పుడు అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని జర్నలిస్టులకు కూడా విలువలుఉంటాయని తెలిపారు. ఉదాహరణగా తన స్నేహితుడు దేశస్థాయిలో యూరియా కుంభకోణాన్ని వెలికి తీశారని సభా మూలంగా తెలియజేశారు. అన్నమయ్య , కడప జిల్లాల ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు శ్రీనివాసులు ,రామసుబ్బారెడ్డిలు మాట్లాడుతూ 65 సంవత్సరాల క్రితం అతి తక్కువ మంది సభ్యులతో ఏర్పాటైన ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గం ఈరోజు దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉందని చెప్పారు. ప్రస్తుతం ఈ మండల స్థాయిలో కూడా ఏపీయూ డబ్ల్యూజే కమిటీలు వేసి రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి జర్నలిస్టులకు ఎటువంటి కష్టాలు వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. గత ప్రభుత్వంలో అక్రిడేషన్లు లో చాలామందికి అన్యాయం జరిగిందని ఈసారి అలా జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ మహాసభలకు ఉపాధ్యాయులు వేణుగోపాల్, మాదాలసాలు వ్యాకరణ కర్తలుగా వ్యవహరించి అందరిని సభా వేదికపైకి ఆహ్వానించారు. శివ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పలు పాఠశాలలకు చెందిన చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతి కార్యక్రమాలు చక్కగా విద్యార్థులు నిర్వహించడంతో మేడా విజయ శేఖర్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. చివరగా ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి, మేడా విజయ శేఖర్ రెడ్డి మహాసభలకు హాజరైన గుర్తుగా విద్యార్థులతో ఛాయాచిత్రాలు దిగారు. మధ్యాహ్నం జరిగిన మహాసభలకు ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హాజరై తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. అనంతరం మహాసభలకు హాజరైన జర్నలిస్టులకు విందును ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేశారు. చివరగా రాజంపేట తాలూకా కు సంబంధించి ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలకు హాజరైన వారందరినీ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి మెమెంటోళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అన్నమయ్య కడప జిల్లాలోని ఏపీయూడబ్ల్యూజే లో ఉన్నటువంటి ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

### విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన
### భోజనం ఇవ్వాలి
### రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అన్నమయ్య సెప్టెంబర్ 3 (తరణం బ్యూరో)ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మంత్రి చిన్నమండెం మండలం, తూర్పుపల్లె గ్రామంలోని ఎంపీ యుపి స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందని ఈ విషయాన్ని ఉపాధ్యాయులు గమనించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తూర్పుపల్లె ఎంపీ యూపీ స్కూల్ నందు ఎంతమంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు బుక్స్ యూనిఫాం, అందించారా లేదా అనే విషయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయులకు సిబ్బందికి ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు.

# కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయండి.

### పిసిసి అధ్యక్షురాలు . షర్మిలా రెడ్డి.



కడప , సెప్టెంబర్ 03:(పి వి ఎస్ వి ప్రసాదరావు) కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలపేర్కొన్నారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ శివశంకర్ లోతేటిని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లా డుతూ దివంగత ముఖ్య మంత్రి రాజశేఖరరెడ్డి కడప జిల్లాలో పారిశ్రామిక ప్రగతిని సాధించి, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉ క్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని భావించారని అన్నారు. ఆయన ఎడతెగని ప్రయత్నాలు చేసినప్పటికీ, “ ఆయన మరణానంతరం ప్రాజెక్ట్ పట్టాలు తప్పింద – న్నారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో వైఎస్ఆర్ జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు యూపీఏ ప్రభుత్వం నిబంధనలు రూపొందించిందన్నారు అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఈ డిమాండ్ను విస్మరించిందన్నారు. ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యం, నిర్లక్ష్యం కారణంగా జిల్లా ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని అన్నారు. రాజ్యాంగబద్ధంగా పార్ల మెంట్ లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వైసీపీ హయాంలో జగన్మో హన్రెడ్డి ప్రచార ఆర్భాటం కోసమే శంఖుస్థాపనలు చేశారని, పరిశ్రమ ఏర్పాటులో ఏమాత్రం పురోగతి లేదన్నారు. పస్తుతం జెఎస్ డబ్ల్యూగా కడప స్టీల్ ప్లాంట్ గాపిలవబడే ఈ ప్లాంట్ నిర్మాణం ఫిబ్రవరి 2023లో ప్రారంభం కావాల్సి ఉ ంది, కానీ ఎటువంటి పురోగతి లేదు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో జిల్లా ప్రజలను తప్పుడు వాగ్దానాలతో పదే పదే మోసం చేశారని కాంగ్రెస్ – పార్టీ గట్టిగా నమ్ముతోందన్నారు. బిజెపి, టిడిపి, వైసిపి చేసిన కఠోర ద్రోహమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒక రోడ్మ్యాప్, సమయపాలనతో ముందుకు వచ్చి తక్షణమే అమలును ప్రారంభించాలని కోరారు. లేని పక్షంలో తమకు జరిగిన అన్యాయాన్ని ప్రజలు గుర్తించేలా కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు అఫ్జలాఖాన్, ధృవకుమరెడ్డిలు పాల్గొన్నారు

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.